YOUNG INTELLECTUAL
ESTABLISHED AUGUST - 2024
BILINGUAL (TELUGU AND ENGLISH)- QUARTERLY - MULTIDISCIPLINARY -
OPEN ACCESS - E - JOURNAL FOR DEGREE COLLEGE STUDENTS AND FACULTY
Published by : D. Yeswanth Reddy, c/o. Tirupathi Reddy, 16-183/1, Ramakrishna Colony,
Mylavaram, NTR District, Andhra Pradesh. Pin : 521230, mail ID : yeswanth.devarapalli@gmail.com
12

# తెలుగు సాహిత్యం పై గిరిజనుల ప్రభావం

**టి రవి నాయక్ IIబిఎ**
**డా, లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ**
**డిగ్రీ కళాశాల మైలవరం – 521230**

## 1.0. ఉపోద్ఘాతం :

భిన్న జాతుల సమహారమైన భారత ఉపఖండంలో అనేక గిరిజన సముదాయాలు నివసిస్తున్నవి. గిరిజనులు తమదైన ప్రత్యక సంస్కృతి , సంప్రదాయం , సామాజిక విలువలను కలిగి ఉంటారు. గిరిజనులు చాలావరకు గుంపులు, గుంపులుగా జీవిస్తుంటారు. పూర్వ కాలంలో వీరు అడవులలో జీవించినప్పటికి ప్రస్తుతం వీరుసమాజానికి చాలా దగ్గరగా , అందరితో కలిసి జీవిస్తున్నారు.

భారతదేశ చరిత్ర , సంస్కృతి ప్రధానంగా గిరిజన తెగల వివన విధానం, ఆచార వ్యవహారాలు, కట్టుబాట్లు ప్రధాన పాత్ర పోషిస్తుంధి. గిరిజన తెగలకు సంబంధించిన పూర్వీకులు ఒక మహోత్తరమైన ఆలోచనలతో గిరిజన సంస్కృతిని కాపాడడం కోసం తండాలుగా తమ నివాసాలుగా చేసుకున్నారు. గిరిజన తెగలు చాలా ఉన్నపటికి కొన్ని తెగల ప్రజలు ఆధునిక సమాజంతో మమేకం అవ్వుతున్నారు.

## 2.0.గిరిజన తెగల చరిత్ర

గిరిజన తెగలు అతి ప్రాచీనమైన మనవ సమూహాలు. ఈ తెగల వారిని ఆదిమ వాసులని, ఆదిమ జాతులని, గిరిజన తెగల సమూహాలని పిలుస్తుంటారు. ఒక్కొక ప్రాంతంలోని గిరిజన తెగలకి ఒక్కొక పేరు ఉంటుంధి. వీరు దాదాపు భారతదేశమంతట ఉన్నారు. కొంతమంది చెప్పే దానిలో " ఈ గిరిజన తెగల వారు మధ్యప్రదేశ్, మహారాష్ట్ర ప్రాంతంలలో ఉండేవారని, వారు

YOUNG INTELLECTUAL
ESTABLISHED AUGUST - 2024
BILINGUAL (TELUGU AND ENGLISH)- QUARTERLY - MULTIDISCIPLINARY -
OPEN ACCESS - E - JOURNAL FOR DEGREE COLLEGE STUDENTS AND FACULTY
Published by : D. Yeswanth Reddy, c/o. Tirupathi Reddy, 16-183/1, Ramakrishna Colony,
521230, mail ID : yeswanth.devarapalli@gmail.com

పశుపోషనకై వచ్చి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రాంతాలలో స్థిరనివాసం ఏర్పరుచుకున్నారు" అని కొందరి అభిప్రాయం. " పెద్ద పరిమాణంలోని వస్తువులని ఎక్కువ దూరం తీసుకువెళ్లి అమ్మేవారని బంజారాలు అని పిలుస్తారు."-1

గిరిజనులని అడవిబిడ్డలుగా, గిరిజన పుత్రులుగా, భూమిబిడ్డలుగా, పిలుస్తారు. వీరు అడవినీ నమ్ముకొని జీవిస్తుటారు. గిరిజనులకి అడవి గురుంచి తెలిసినంతగా మరి ఏ ఒక్కరికీ తెలియధు. వారు అడవినే అమ్మగా నమ్ముతారు."గిరిజనులను పురజనులు" గా ఆచార్య సినారె గారు నిర్వచించారు-2. గిరిజనులు కొండలు, లోయల్లో, నివసిస్తూ వారిదైనా సంస్కృతి, సాహిత్యాలతో జీవిస్తూ నాగారికులకు ఎంతో మేలు చేశారు-చేస్తున్నారు-3.

**3.0.గిరిజన తెగల రకాలు:**

ఒక ప్రత్యేక భూభాగంలో నివసిస్తూ ప్రత్యేక సంస్కృతి లక్షణాలున్న ప్రజలను సమూహాము, తెగ, లేదా గిరిజనులుగా పరిశోదకులు పేర్కొన్నారు-4. అనాది కాలం నుంచి అడవులు, కొండ, ప్రాంతలోన్నే నివాసం. వేట లేదా  వ్యవసాయం ప్రధాన జీవనవిధానం. సొంత సంప్రదాయాలు, మత విశ్వాసాలు, బలమైన బంధుత్వలతో సాగుతున్న సనాతన సహజీవనం. వీరికి ప్రకృతి అంటే చాలా ఇష్టంగా భావిస్తారు, జంతువులను వీరు పూజిస్తారు. కనుక జంతువులపై అంతులేని ఆరాధన. ఇదే అమాయకులైన అడవి బిడ్డల చారిత్రక బతుకు చిత్రం. వీరిలో చాలా వరకు గిరిజనులు భౌగోళికంగా దూరంగా, ఒంటరిగా జీవనం గడుపుతున్నారు. వీరికి సమాజంలో కలవడానికి బిడియం, సంకోచం. ఆంధ్రప్రదేశ్ లో నివశిస్తున్న గిరిజనుల సంస్కృతి, జీవనవిధానం ప్రత్యేకమైనవిగా కనిపిస్తాయి. ముఖ్యంగా ద్రావిడ, ఇండో ఆర్యన్, ముందరి,తెలుగు భాష కుటుంబాలకు చెందిన గిరిజనులు నివసిస్తున్నారు.

YOUNG INTELLECTUAL
ESTABLISHED AUGUST - 2024
BILINGUAL (TELUGU AND ENGLISH)- QUARTERLY - MULTIDISCIPLINARY -
OPEN ACCESS - E - JOURNAL FOR DEGREE COLLEGE STUDENTS AND FACULTY
Mylavaram, NTR District, Andhra Pradesh, Pin : 521230, mail ID : yeswanth.devarapalli@gmail.com

**ఆదివాసీ కులాలూ :**

గోండు, కొలమ్, ప్రధాన్, తోటి, మున్నేవార్, చెంచు, బంజారా,కోయ,కొండారెడ్లు అంతే కాకుండా మొత్తం గిరిజన తెగల సంఖ్య మిగిలిన తెగలతో కలిపి మొత్తం 32 తెగలు.

**4.0.తెలుగు సాహిత్యం పై గిరిజనుల ప్రభావము**

తెలుగు సాహిత్యంపై గిరిజన ప్రభావం కొంత ఉంధి. మొదటిగా ఆదివాసీ సాహిత్యం అనేది భారతదేశంలో ఉంధి. ఈ గిరిజన సాహిత్య సాంప్రదాయంలో మౌఖిక సాహిత్యం మరియు గిరిజన భాషలు లిఖిత సాహిత్యంలో ఉన్నాయి. ఈయొక్క గిరిజన సాహిత్యం లోని ప్రాధమిక లక్షణం అందులో జీరిజన తత్వశాస్త్రం ఉండటం. అంతే కాకుండా తెలుగు సాహిత్యం లో కూడా ఎన్నో రకాల అంశాలు, వివిధ రకాల ప్రక్రియలు వంటివి తెలుగు సాహిత్యం లో భాగంగా ఉన్నాయి. తెలుగు సాహిత్యం మరియు గిరిజన సాహిత్యం లో కొన్ని తేడాలు ఉన్నాయి.వీటి భావాలు కూడా వీరువేరుగా ఉంటాయి. తెలుగు సాహిత్యం అనేది రెండు రకాలుగా ఉంధి.

ప్రాచీన తెలుగు సాహిత్యం, ఆధునిక తెలుగు సాహిత్యం. వీటినీ యెందరో కవులు ఆదరించారు,అలాగే రాజులు కూడా యెంతో మొగ్గుచూపారు.కానీ తెలుగు సాహిత్యాన్ని ఆదరించిన రీతిలో గిరిజన సాహిత్యాన్ని అభిరుద్ధి పరచలేధు. కాబట్టి తెలుగు సాహిత్యం పై గిరిజనుల ప్రభావం చాలా తక్కువనే మనం గ్రహించవచ్చు.

**5.0. గిరిజన తెగల ముఖ్యమైన పండుగలు :**

మనం గమనించినట్లైతే పండుగలు చాలా ఉంటాయి. వీటిని విభిన్న మతాల వారు, విభిన్న కులాలవారు జరుపుకుంటారు. కానీ గిరిజన తెగల పండుగలు వీటికి వ్యతిరేకంగా ఉంటాయి. విభిన్న తెగల వారు వివిధ రకాలుగా, వారివారి సంప్రదాయాల ప్రకారం జరుపుకొంటారు. బంజారా / లంబాడీల తెగలకు సంబంధించిన ప్రజలు, హోలీ పండుగను యెంతో ఘనంగా జరుపుకొంటారు. ఈ పండుగ సంప్రదాయం ఒక్కొక ప్రాంతానికి ఒక్కో విధంగా

ఉంటుంధి. ఆంధ్రప్రదేశ్ లో ఉన్న బంజారాలు రంగులు పూసుకొని జరుపుకుంటారు. తెలంగాణ మరియు ఇతర రాష్ట్రాలలో లంబాడీలు తమ వస్త్ర ధారణ చేసి నృత్యాలు, పాటలు పాడి పండుగను జరుపుకుంటారు. అలాగే కోయ జాతికి చెందిన ప్రజలు సమ్మక్క, సారలమ్మ జాతరను జరుపుకుంటారు. వీటికి ఎంతో ప్రాధాన్యత ఉంది. ఇవే కాకుండా కోయ తెగ ప్రజలు ముత్యాలమ్మ, ఎల్లమ్మ మొదలైన పడుగలను జరుపుకుంటారు. గిరిజన తెగల వాసులు ప్రకృతి దేవతలను పూజిస్తారు. వీరు ప్రతి పండుగకు ప్రతిసారి కుటుంబంలో చనిపోయిన వారిని స్మరిస్తూ, నిప్పులలో నెయ్యి పోసి, దాని చుట్టూ మధ్యాన్ని చిందిస్తారు.

**6.0. గిరిజన తెగలకు చెందిన ముఖ్యమైన రచయితలు** :

1) సుశీల సమద్ - ముండా తెగ
2) ఆలిస్ ఏకా - ముండా తెగ
3) జసింతా కేర్కేట - ఒరాన్ తెగ
4) ఉషా కిరణ్ ఆత్రం - గోండు తెగ
5) మల్లిపురం జగదీష్ - సవర తెగ
6) పద్య అనసూయ - కోయ తెగ
7) సూర్య ధనంజీ - బంజారా

**7.0. ముగింపు :**

గిరిజన తెగల ప్రజలు భారతదేశం లో ఒక భాగం. వీరి సంస్కృతి, సంప్రదాయాలు మరియు వారి భాష ప్రక్రియలు, సమాజనికి యెంతో దోహద పడుతున్నాయి. ఈ అడవి బిడ్డ లు మనలో ఒక భాగంగానే మనం భావించాలి. ఆయుర్వేద శాస్త్రంలో వీరి సేవ ఎంతో ఉంది. చాలా వరకు ఈ గిరిజన తెగల ప్రజలు అడవులనే అదరం చేసుకొని, అందులోనే మిగిలి

పోతున్నారు. ఇలా అవ్వడానికి గల కారణాలు ఆయా ప్రదేశాలకు అలవాటు పడటం , ధ్రుడమైన కుటుంబ వ్యవస్థలు. బయట ప్రపంచం తో సంబంధం లేకుండా, ఆయా అడవుల్లో జీవిస్తూ, తమ జాతి సంస్కృతి ని కాపాడుకుంటూ, వన్య బిడ్డల వలె జీవనం గడుపుతున్నారు.

**8.0. పాదసూచికలు** :

1) శీనయ్య, భారతదేశ చరిత్ర, పుట సంఖ్య-754

2) ఆచార్య ఎం. గోనా నాయక్, గిరిజన సాహిత్యం, పుటసంఖ్య- XI

3) ఆ ఆచార్య ఎం. గోనా నాయక్, గిరిజన సాహిత్యం, పుటసంఖ్య – 08

4) ఆచార్య ఎం. గోనా నాయక్, గిరిజన సాహిత్యం, పుటసంఖ్య - 07

5) ఆచార్య ఎం. గోనా నాయక్, గిరిజన సాహిత్యం, పుటసంఖ్య – 08

**9.0. ఆధార గ్రంథాలు :**

1) గిరిజన సాహిత్యం – ఎం. గోనా నాయక్, తెలుగు అకాడమీ, హైద్రాబాదు.

2) భారతీయ గిరిజన సంస్కృతి – ఎం. కిషోర్.

3) ఆధునిక సమాజంలో గిరిజన భాష సంస్కృతులు, భూక్యా తిరుపతి.